# సంజీవరావ

## రుద్రాభట్ల నరసింగ

క్రచ్చేరీనుంచి వచ్చి పడక కుర్చీలో కూలబడగానే ఒక పక్కకి ఒరిగి పోయేడు సంజీవరావు.

నులకమంచం తలలోనుంచి సగం లేచి 'ఇంత మతిమరుపు మనుషులు ఆ ఆఫీసులో ఎలా పనిచేస్తున్నారు చెప్మా! కాని నట్లు పారేసేడని చెప్పి బుచ్చిగాడిని పొద్దున్నే గదా తంతున వెంటేడు' అంది ఉమాబాయి.

ఆ మాటలలో తన మీద ప్రేమ కంటె కొడుకు మీద వాత్సల్యమే ఎక్కువగా ధ్వనించినందుకు సంజీవరావులో ఈర్ష్య రేగింది. ఒళ్ళు మండింది. ఆఫీసులో తిన్న చీవాట్లన్నీ చక్రవర్తితో సహా ఇల్లాలు నెత్తి మీద వడగళ్ళ వానలాగ కురిపించి వేద్దామా అనుకున్నాడు. కాని వెంటనే ఆమె మొగం చూసి శాంతించేడు. పేరుకి ఉమాబాయి అయినా ఆమె పుత్తడి బొమ్మ. దీనికి తోడు ముగురు పిల్లల తల్లి అయి పొందిన నిండు తనంతో, పసుపూ, నూనెజిడ్డూ మున్నగునవి అంటుకుని వింతరంగు లీనుతున్న మాసిన చీరతో, నడుంకట్టుతో, మీ టూత్ పేస్టు పేరూ వినక పోయినా చిరునవ్వుల పోటీలో గెలిచిన వారిని సైతం వెక్కిరించేటంతటి తెల్లని నవ్వుతో ఆమె తన యెదుట నిలబడేసరికి దారి పొడుగునా తను పక్క చూపులు విసరగా కనిపించిన వాయిల్, జార్జెట్, షిఫాను చీరల అమ్మాయిలందరినీ మరచి పోయేడు సంజీవరావు. అంతేగాదు; సంధ్యాకాంత, పనీపాటూ లేని కవులూ, చిత్రకారులంతా తనని చూపులతో మింగేస్తూంటే, సిగ్గుపడిపోయి తన చీకటి కొంపలో ఒదగడానికి రాలేదు గద—అనుకునేటంతటి భావుకత్వాన్ని పొందేడు.

పక్కింటి అనంతరావు పంతులు కబురు పంపించేడు. గబుక్కున లేచి గుండీలు లేని పేంటు ముందుతోకని సరిగా దోపుకుంటూ 'ఇదుగో, మడత మంచం ఊచలు ఊడలాగి వుంచు' అని చెప్పి వెళ్ళేడు సంజీవరావు.


అనంతరావు విశాలమైన పడక కుర్చీలో పెద్ద పరుపు చుట్టలాగ బిగువుగా పట్టి కూర్చున్నాడు.

'అరె చిన్న పనుండి పిలిపించేను సంజీవరావుగారూ. మా బంట్రోతు వెధవలు రాలేదు. కొత్త బజారు సామాన్లు తెప్పించి పెట్టాలి' అన్నాడు. అనంతరావు తన హోదాకి తక్కువ తనం కలగనంతవరకూ బ్రతిమాలే ధోరణిలో.

అనంతరావు మ్యునిసిపల్ హైస్కూలులో ఉపాధ్యాయుడు. నీతి పాఠాలు వల్లించి పెళ్ళాం బిడ్డల ఉసురు పోసుకునే కొంతమంది తెలివి తక్కువ మేష్టర్లలాగ గాక, ఈయన మొదటినుంచీ చాకచక్యంతో మసులుకుని క్షేత్రాన్ని రెట్టింపుచేసి తన కడుపున బుట్టినవారు కడుపులో చల్ల కదలకుండా పేరు ప్రతిష్ఠలతో బతకడానికి వీలుగా నిరవాకం చేసేడు; చేస్తున్నాడు. ఇతను పై వారికి లోభిగా కనిపిస్తే ఇంట్లో వారికి ఖర్చుదారుగా కనిపిస్తాడు. రెండింటిలోనూ నిజం లేక పోలేదు.

అతను అలా కోరగానే సంతోషంతో సంజీవరావు మొగం ఇంతయింది. 'అయ్యో దానికేం భాగ్యం. చేతులో ఉన్న పని గదా. మూడు నిముషాల్లో తెచ్చిపడేనూ!' అన్నాడు.

'ఒరే చిన్నా, అమ్మనడిగి చీటీ రాయరా—అశ్వే మీరు తేవడం కాదు. కూలివాడి



# ంసారం

శ్రీ

కొత్తిందండి—ఆఁ 'మా కిష్టిగాడెలా చదువుతున్నాడు?' అని అడిగేడు అనంతరావు.

'అనరేఁవిఁటండీ ఫస్టుగా చదువుతాడు.' ఆ మాత్రం పొడిదియ్య గలిగేడు సంజీవరావు.

'నిజమేఁ అనుకోండి. కాని వాడు మాటలు పోగండీ మా పెద్దవాడిని చూసేరూ? పైకలాగ కనిపిస్తాడుగాని నిజంగా తెలివుస్. వాళ్ళ పెళ్ళి కంతటి వాడై పోతాడు—ఏం అయింటాఁ?' అని తేల వేసేడు.

ఆ యిల్లాలు లోపలినుంచి జవాబిచ్చింది: 'ఉండండి మరి—అయిదు పీసెల పంచదార లాపట్టుకాని?'

'ఇదుగో, ఒకటో తారీఖు ఇక పది రోజులే వుంది. కొంచెం కొంచెం పోయిందే—అప్పుడెలాగా మళ్ళీతెమ్మాలి తెచ్చిపెట్టాం కొంటాం' అని భార్యకు జవాబు చెప్పేడు అనంతరావు.

'అబ్బ! ఒకటో తారీఖు ఇంకా పది రోజులుందీ! అయితే మరో పీస్ రాయరా చిన్నగా. నయం, వారకేఁ అనుకుంటున్నాను. కాఫీ గుండ ఎంత రావాలంటే... ఒక చిట్టీ ఆ కాఫీగుండ దబ్బా ఇలా ఇవ్వు...ఆఁ ఇంకా రెండు రోజులకుంది. బియ్యాన్ని రాయరా పద్దుకుంటే అదే సరిపోతుంది...' అని ఆమె చెప్తూంది.

సంజీవరావు కొన్ని క్షణాలు అనంతరావు మొహంమీద చూపు నిలిపి 'అయితే పంతులుగారూ మొదలు తెమ్మంటారా ఇప్పుడే?' అని అడిగేడు.

"ఉఁ తీసుకురండి చూద్దాం."

అనాటిమాటకే పొంగిపోయేడు సంజీవరావు.

ఇంతలో మిత్రాదు చీటీ పట్టుకు వచ్చి అతనికి అందించేడు. మేనరుగారు కొండు మామిడాయిల బుట్టా, మూడు పావలాలు తిరిగి "అతిరో జాలిందట మా బంట్రోతుకి ఇక్కడ చివరలో ఈ మూడు పావలా లంటగట్టేడు. ఇది మీరు మార్చుకుని పూదండి" అన్నాడు.

సంజీవరావు మారు మాట్లాడక డబ్బులందుకుని జేబులో వేసుకున్నాడు. "డబ్బు వచ్చినట్లేనండీ!" అనే అనంతరావు హెచ్చరికకు 'ఆ ఆ!' అంటూనే బయలుదేరేడు.

[illegible] రొంగొంగా సంచిలో వేసు [illegible] ఒకామెగారు 'ఏంటి పంతులుగారూ, ఏదినా కొర్కెనాఁ ఏవిటీ? ఇన్ని మామిడ్లుపట్టుకొస్తున్నారు?' అనిఅడిగేడు.

సంజీవరావు తోటకుమాస్తా "మొన్నోపట్ల లక్ష్మీ గారిదమిచ్చ కదండీ మావు కొరుగారూ! అని నవ్వేడు అమాయకంగానే. అందరితో పాటు ఈ మాటుపోస్ట్కి సంజీవరావు కూడా నవ్వితే అతని మనస్సు చివుక్కుమంది. ఈ ప్రపంచంలోని అనేకతలలో అనాలోచితంగా పోస్టాన్ని తెచ్చిపెట్టుకుని వాగేమనుష్యుల వృష్టి ఒకటి—అనుకున్నాడు.

మాలివాడెవరూ కొరకలేదు. తానే ఎత్తుకుని బరువుగా నడిచి "సంజీవరావు సంజీవరావు అయేదురా!" అనుకుంటూ ఇల్లు చేరుకున్నాడు.

"ఆకేఁవిఁటండీ అన్నేటి మామిడ్లు!" అడిగింది ఉమాబాయి సంబరంతో మగడి బరువు దింపుతూ.

'రేపు మన పెళ్ళి నాలుగోనాటి ఉత్సవం జరుపుకుందామనీ. ఆ ఊరగాయకి" అన్నాడు సంజీవరావు నవ్వు తెచ్చుకుని.

ధర్తి! మొదలనందిస్తూ "కొడకానివిటి కొంపదీసి?" అన్నది.

'కొట్టుకలసింది. పాలి గరితేకపోయినా పిల్లల్ని ఊ కంటున్నా కే—'

'ఛీ! మనకే పరువుండి ఉన్నారని అలాటి మాటలుకి పోకిందరేకపోయినా నన్ను కట్టుకున్నందుకు మీ కేమీ నయ్యాలో!"

'మరో నలుగురినికని నా పెత్తిరక్క ఉండాలి!'

ఉమాబాయి దత్తున కన్నీళ్ళు పెట్టుకుంది.

'మగాళ్ళు అనోచ్చినమాటా అనకూడని మాటా తెలీదు. మీకు బయట తేకు తెచ్చి పోవాలని కోరుకోండి. అంతేగాని పిల్లల్ని వనకండి!' తర్వాత ఆమెకి మాట పెగలలేదు.

సంజీవరావు నిట్టూర్పు విడుస్తూ, పొద్దుటిలా పట్టుకుని అనంతరావుగారి యింటికి వెళ్ళేడు.

'అరె! మీకే పట్టు కొచ్చేరా సంజీవరావుగారూ!' అన్నాడు అనంతరావు ఆశ్చర్యపడి.

'ఫర్వాలేదు లెండి. ఎవరైతేనేమి' అన్నాడు సంజీవరావు మాటదించుకుంటూ.

'మాలివాడి కొత్తిందనుకున్నానే!'

'ఎవరూ కొరకలేదండి'



# సంజీవరావు సంసారం

'పోన్లెండి...ఆమూడు పావలాలూ మాకేయా?'

'లేదండీ. బజారంతా కాళ్లరిగేలాగ తిరిగేను. ఒక్కడూ మొగ్గండే' అంటూ ఆయనకి చిల్లర నివ్వసాగేడు.

'అన్నింటికీ బిల్లులు రాయించుకు వచ్చేరా?'

'అయ్యో! అది మరిచి పోతానా?' అని బిల్లులని అందించేడు.

'ఆఁ ఈ తమలపాకులకట్ట ఎలాగండి?'

'మూడణాలండి.'

'అరె! కిందటివారం బేడా ముక్కానీకే తెచ్చేనే మా బంట్రోతు'

సంజీవరావు సిగ్గుపడిపోయేడు. ఛీ! ఏం మనుషులు! ఏంలోకం! కానీ కోసం సాటి పెద్దమనిషిని నిర్మొగమాటంగా అనుమానించడం ఎలా సాధ్యం అవుతుంది చెప్మా వీళ్ళకి! 'ఈ వారం కొంచెం ప్రియమై ఉంటాయండి.' అన్నాడు—మాటలకి ఎన్ని రంగులు పులమాలో ఇంకా తెలియని సంజీవరావు.

అనంతరావు పంతులు ఇలాగే ప్రతీదానికీ లెక్క అడిగి చివరకి సంజీవరావు చేసిన బేరం విషయంలో చిన్న అసంతృప్తిని వెలిబుచ్చాడు.

'ఆఁ చూడండి. మా సంసారంకంద రాబడికి రెట్టింపవుతోంది ఖర్చు. అంచేత నేను వస్తువు నాణ్యం చెయ్యడంలోనూ, బేరమాడ్డంలోనూ వర్తకుడికే టోపీ వేసేటంతటిగట్టివాడి నయేను'

'అంతవరకూ ఎందుకూ? రాత్రి సినిమాకి వెళ్ళేం. నాలుగు బాక్సు టిక్కెట్లకీ, కూల్ డ్రింక్సుకీ, ఏవో పిల్లలు తినడానికి అన్నిటికీ కలుపుకుని పదిరూపాయిలైందనుకోండి. ఇక సినిమా అయేక అంతా ఓ రిక్షాలోనే ఎక్కేసేం. మనం ఏమిటో అనుకుంటాం గానీండి ఈ బళ్ళవాళ్ళందరూ వట్టిబోళా మనుషులంటే నమ్మండి. మనం ఇట్టే కనిపెట్టేస్తాం లెండి. దానన్నపేటకి పోనీమంటే వస్తే దారి అడిగేడు. ఆఁ వీడిది ఈ వూరు కాదురా అని గ్రహించేసేను. ఇంటికి రాగానే ఎంతిమ్మన్నావన్నాను. మీ దయన్నాడు. కాదు చెప్పమన్నాను. పావలా ఇప్పించండి. అన్నాడు. మూడణాలు ఇస్తాను తీసుకోమని చెప్పి పంపించేసేను. అసలు అశోక్ నుంచి ఇక్కడికి కెంతని అడగరేం? అర్ధ రూపాయి చవట పెద్దమ్మరేటు! అదీ అలా వుండాలి బేరమంటే!

'ఆఁ అన్నట్టు మీరేదో పనితొందర్లో ఉన్నట్టున్నారు. కూర్చోబెట్టేసి సందుకు ఏమీఁ అనుకోకండి. ఆఁ వీటి మాటేం చెప్పేరు?' అన్నాడు అనంతరావు ఊచలని చూపిస్తూ.

ఇంతసేపూ సంజీవరావు ఆ రిక్షావాడి కథకి రూపకల్పన చేసుకుంటున్నాడు. పుష్యమాసపు ఎముకలు కొరికే చలిగాలిలో దోమల బాధలో ఆ కుటుంబాన్ని పెద్ద చెరువుగట్టు మీదుగా, అయ్యకోనేరు గట్టు మీదుగా కిక్కిరంచన లేకుండా లాగి యజమాని యిచ్చే మూడణాల డబ్బులని కళ్ళకద్దుకు పోతున్న ఆ రిక్షావాడెవడో కాని సంజీవరావు గుండెని కదిలించేసేడు.

అనంతరావు చివరిమాట విని ఇప్పటికైనా సొంత గొడవ వదలి తన విషయం ఎత్తినందుకు సంతోషించేడు సంజీవరావు. 'రూపాయన్నరకి ఇచ్చేద్దా మనుకుంటున్నానండి' అని చెప్పేడు అతను.

'రూపాయిన్నరే!?' ఆశ్చర్యపోతూ 'పాతవి గదండి' అన్నాడు అనంతరావు.

'అయ్యో కొత్తవేనండీ. రెండు నెలలే అయింది కొని.' నిజానికి నెల్లాళ్ళ కిందటే మూడు రూపాయలు పెట్టి కొన్నాడు.

అనంతరావు ఆలోచించి 'కొత్తవైతే మీ రెందుకు అమ్మేస్తారు చెప్పండి' అన్నాడు ఏదో మూలనున్న లాపాయింటు లాగిన వకీలులాగ.

'అరె! నిజంగా ఇది కొత్తవే పంతులుగారూ. మా ఆవిడ పురిటికి నా నులకమంచం ఇచ్చేసేను. కింద పడుకోలేక అటకమీద వున్న మడతమంచం తీయించి దానికీ వూచలు వేయించేను. ఇప్పుడు మా కడసారి పిల్లవాడికి తల్లిదగ్గర పాలులేక పాలడబ్బా కొనవలసొచ్చి యివి అమ్మేస్తున్నాను' అంటూ ఆత్రిజాతుల సంజీవరావు ఆ వూచల చరిత్ర చెప్పుకు వచ్చేడు.

'సరేలెండి. మా ఇంట్లో ఉన్న మంచాలకే అవరించేవాళ్ళు లేకపోయినా ఏదో మీ అవసరానికి ఆదుకున్నట్టుగా ఉంటుందని పుచ్చుకోడం గానీ—మీ రన్నదీ గాదు, నే నన్నదీ గాదు. రూపాయి తీసుకోండి' అంటూ చిల్లర తీసి నాలుగు పావలాలు లెక్కపెట్టి కొంచెం తటపటాయించి అతని కిచ్చేడు అనంతరావు.

సంజీవరావు చేతిలో పడిన దేదో చాలను కునే రకం. కిక్కురుమనకుండా పుచ్చుకుని లెక్కయినా చూడకుండా జేబులో వేసుకుని లేచేడు 'మరి. వస్తానండీ' అంటూ.

'ఆఁ. కొంచెం ఆ మంచానికి గుడ్డ ఎక్కించండి' అని ఒక మూల వున్న మంచాన్నీ, కొత్తగుడ్డనీ చూపించేడు అనంతరావు పంతులు.

'అలాగే' అని నిముషం కిందటివరకూ తనవే అయిన వూచలతో ఆ పరాయి మంచానికి గుడ్డ ఎక్కించసాగేడు సంజీవరావు.

పగలల్లా ఆఫీసులో పనిచేసి అలసి హూనమైపోయిన ఒడలిని రెండు నెలలుగా ఏ మంచంమీద పడేసి స్వర్గసుఖంలాటి నిద్ర ననుభవించేడో, ఆ మంచంలో ఒక భాగాన్ని యివేళ అమ్ముకుంటూంటే కాలు తెగ్గోట్టుకుంటున్నట్టుగా వుంది అతికి. ఎక్కేటప్పుడు వూచలుచేసే కిచుకిచు ధ్వని అతనికి 'సెలవోయి మా స్వామి సెలవోయి సెలవోయ్!' అనే వీడ్కోలు పాటలా వినిపించి బాధపడ్డాడు.

ఆ పని పూర్తయి ఇవతల బడేటప్పటికి దీపాలు పెట్టేరు. నల్లకోమటి కొట్టుకి కాళ్ళీడ్చుకుని వెళ్ళి 'గోల్డుభామ మార్కా పాలడబ్బాలున్నాయోయి సెట్టీ?' అనడిగేడు.

"ఆ ఉన్నాయి రూపాయి పావలా—ఇంద కిరసనాయిలు" అన్నాడు కోమటి ఇంకో బేరం చూస్తూ.

"డబ్బా చూపించవోయ్!"

"దమ్మిడీ తగ్గదు. ఒకే సీన్నీ గోల్డుభామ పాలడబ్బా అందుకో — బేడా కానీ యియ్యి."

సంజీవరావు డబ్బాచూస్తూ బేరసాణ్యాల మీద అనంతరావు యిచ్చిన ఉపన్యాసాన్ని గుర్తుకు తెచ్చుకున్నాడు. ఆలోచించి ఆలోచించి "ద్వాపరయుగం వోస్తువుకి కలియుగం ధర చెపుతున్నా వేమిటోయి సెట్టీ?" అన్నాడు తనేదో మహా తెలివిగా ప్రారంభించినట్టు మురిసిపోతూ.

"ఇప్పుడు బటాణీ లివ్వరు. ఇక్కడికొచ్చే గుంటలందరూ ఇది మరిగేరు—అలాటి తిరకాసేమీ ఉండదండీ. ఇప్పుడే పేకేజి పెట్టె లిప్పి తీసినవి. ఇష్టమైతే పుచ్చుగోండి, లేకపోతే వొదిలేండి"

"అరె ముండకొడకా! వ్యాపారి కూస్తరులో మర్యాదగా మాట్లాడ్డం కూడా వీడికి తెలీదు కాబోలు!" అనుకుంటూ ఇంకా మాట్లాడితే ఏమంటాడో అని భయం వేసి ఊచలమ్మిన డబ్బులూ, తన జేబులో అదివరకే ఉన్న ఒక పావలా కలిపి త్రాసులో వేసేడు.

కోమటి ఒక మాటు లెక్క మాత్రం

నంజనగూడు పంథపాదివారి
జ్వరేగ్
సకల జ్వరములను అద్భుతముగా నివారించును.
క్యాటలాగ్ ఉచితము
యునైటెడ్ కన్సర్న్, మదరాసు-1.
బ్రాంచీలు: హైదరాబాదు & విజయవాడ.

చూసుకుని గబుక్కున పడేసుకున్నాడు పెట్టెలో.

ఇంతలో పదిరూపాయల చిలర ఇమ్మంటూ పక్కనున్న కిల్లీ కొట్టువాడు వచ్చేడు. పెట్టి పెట్టె తెరచి లెక్కపెట్టి యిస్తూండగా సంజీవరావు ఇంటి మొగం పట్టేడు.

ఇంటికి వచ్చీరాగానే అతనిని భార్య అడిగిన ప్రశ్న "పాలడబ్బా తెచ్చేరా?"అని.

"లేకపోతే నువ్వు ఇంటి గడప తొక్కనిస్తావు?" అని విసుగ్గన్నాడు సంజీవరావు.

ఉమాబాయి నవ్వింది. "మీ పుత్రరత్నం అచ్చం మీ పోలికే. పాల వేళ దాటిందని గుక్కవిడవకుండు ఏడుస్తున్నాడు. అలాటి సుకుమారుడి లేని కొంపలో పడడవెందుకో! అన్నది.

భర్త బయటినుంచి వస్తూనే ఇంటినిండా వ్యాపింపజేసే మబ్బులని తను మాటల గాలితో పారదోలి నవ్వు వెన్నెలని కాయించడం నేర్చిన కొద్దిమంది ఆడవాళ్లలో ఉమాబాయి తల మానికం లాటిది. ఇక ఈ వాతావరణంలో కరగిపోని మొద్దు గుండెవాడికి శారద రాత్రిలో కూడా విశేషం కనిపించదు.

సంజీవరావు చటుక్కున ఆమె గడ్డాన్ని పుచ్చుగుని 'ఏం నీలాటి సుకుమారి ఏరి కోరి నా కొంపలో పడగా లేనిది వాడిక్కడ పుడితే తప్పా?' అనురాగం ఉట్టిపడేలాగ అడిగేడు.

'పోదురూ!' అని పాలడబ్బా తీసుకుని వంటింట్లోనికి వెళిపోయింది ఉమాబాయి — మగడికి కనబడకుండా ముసి ముసి నవ్వులు నవ్వుతూ.

ఆ రాత్రి సంజీవరావుకి ఎంతసేపటికి కునుకు పటలేదు.

ఉమాబాయి మంచినీళ్లకని లేచి 'ఏవండీ, అటూ ఇటూ దొరుతున్నారు? నిద్రరావడం లేదూ?' అనడిగింది.

'ఎలా వస్తుంది? పక్క ఒక్క మంచంగుడ్డ. నేల హిమాలయమే గదా? కొంతసేపటికి ఏ తేలో వచ్చి పాములు లేని లోటుని తీరుస్తే ఎలాగా ఉమాపతినే కాబట్టి మదన దహనుడిని కూడా అవుతాను. మంచి సంయమనం అలవడుతుంది.

ఇలా కొన్నాళ్లు పడుక్కుంటే ముష్ముందు దేశానికీ మనకీ కూడా ఉపకారం చేసిన వాడినవుతాను.' అన్నాడు సంజీవరావు.

'ఏమిటో ఆ త్రిమూటలా నాకు నాకొక్కటి అరవై ఏడవదు.' అంది ఉమాబాయి అమాయికంగా.

'ఎలా అర్థమవుతుందో? మీ ఆడవాళ్లకి ఓపలేని మనిషని చెప్పి కొన్నారూ, బాలెంతరాలని చెప్పి మరి కొన్నారూ ఎప్పుడూ ఏదో భోగం జరుగుతూనే వుంటుందిగదా?'

అని నవ్వేడు సంజీవరావు.

'పోనీ ఆ ఓపలేనితనం; బాలెంత తనం మీరే తీసుకుని ఆ భోగాలేవో మీరే అనుభవించ కూడదో?'

'చంపేసేవు! ముందా మంచినీళ్లందుకో;'

*  *  *  *

మరునాటి పొద్దున్న మామూలుగా అనంతరావుగారి రెండో కొడుక్కి ప్రయివేటు చెప్పడానికి వెళ్లేడు సంజీవరావు.

ఇంట్లో ఏదో గోల జరుగుతూంది. పిల్లల కార్యక్రమం కాబోలు ననుకుని చాపమీద కూర్చున్నాడు. కాని మొదట ఆ గోల అడవి పక్షుల కలకలారావం లాగ ఉండి క్రమంగా బోరుగాలి రొదలాగనూ, సముద్రపు హోరులాగనూ, బ్రిడ్జిమీద మెయిలుబండి చప్పుడులాగనూ, జలపాతపు ధ్వనిలాగనూ, చివరికి రేకులషెడ్డుమీద వడగళ్ల వానలాగనూ వినిపించింది సంజీవరావుకి. వెంటనే తన భావుకత్వానికి ఒక్క క్షణం పాటు అబ్బురపడకుండా ఉండలేకపోయేడు. పలుకులవెలది అలక సేవిస్తూన్నప్పుడు తనని బ్రహ్మ సృజించియుండబోలు. తననుగుట ఆ చిరాకులో 'అంధటాగూర'ని వ్రాయబోయి, 'ఆఫీసుగుమాస్తా' అని వ్రాసియుండబోలు...ఇలా దొర్లుతున్న అతని ఊహాచక్రం అనంతరావు అడుతగలడంతో

(57-వ పేజీ చూడండి)




"ఇవ్వై విరుందు"—ప్రతి శుక్రవారము రేడియో సిలోన్ 41.72 మీటర్ల మీద సాయంత్రం 6-30 నుండి 6-45 వరకు విని ఆనందించండి.

# ★ సంజీవరావు సంసారం ★

(౪౬-వ పేజీ తరువాయి)

మాడు పట్టీలు కొట్టింది.

'వచ్చేరా సంజీవరావుగారూ!' అంటూ లోపలికివెళ్ళి వస్తూంటేళ్ళ పెద్ద కొడుకుని రెక్కపట్టుకొని బరబర ఈడ్చుకువచ్చి 'ఇప్పుడు చెప్పరా వెధవా! నాకెలాగా తెలుస్తుంది. వొళ్ళు విలువకా చీరేస్తాను. చెప్పు! ఆ పదిరూపాయిలేమయేయి. ఇవి నీ నిక్కరు జేబులో కెలావొచ్చేయి. ఊఁ కక్కరా వెధవా!' అని గర్జిస్తున్నాడు.

ఆ కుర్రాడితల్లి వాడిమీదకివంగి 'అబ్బబ్బ వాడినలా చెదరగొట్టేకండి జడుసుకుంటే భూపంవొస్తుంది. నాతో చెప్పకా బూ ఖర్చేలేదు. నువ్వు తియ్యలేదుకదూ? మా బాబు నా చెవిలో నిజంచెపాడు? అంటూ తనచెవిని తన చెవిదగ్గరకి తీసుకుంది.

'తియ్యలేదమ్మా!' అంటూ బిక్కమొగం పెట్టేడు కుర్రాడు.

'నోర్మూయ్! నిజంచెప్పు! సంజీవరావుగారూ!'

సంజీవరావులేచి వారిదగ్గరకి వెళ్ళేడు.

అనంతరావు నిముషనిముషానికి కోపంతో గాలి ఊదుతున్న బుంగలాగ ఉబ్బిపోతున్నాడు. అతను పళ్లుకొరుకుతూంటే కాటేయబోతున్న దీపపుర్వసర్పమైనా బుసబుసగయి పోతోందేమో అనిపిస్తుంది.

'చెప్పరా! దొంగవెధవా!' అని ఉరిమేడు అనంతరావు.

కూతుళ్లు పెత్తగా నేతోసుకువచ్చే నీరులాగ ఒక్కసారిగా ఏడ్చేసేడు ఆ కుర్రాడు. '...హీ హీ ఊ...' అని సంజీవరావువైపు చూస్తూ వణికిపోసాగేడు.

'ఇచ్చేరా? పింజారివెధవా! దేనికి?'

'కిల్లీలకి...'

'ఊఁ ఇంకా దేనికి? చెప్పు నిజం!'

కుర్రాడు మాటాడలేదు.

తంబుర మొట్టికాయపడింది వాడి తలమీద.

'అమ్మో, చెప్తున్నాను నాన్నోయ్. నన్ను చంపకు నాన్నోయ్! అంతా చెప్తున్నాను! నిజమే చెప్తానే అమ్మా! కిల్లీలకి సిగ—'

'అప్రాచ్యపు వెధవా! పిల్లాళ్ళ సిగరెట్లకీ కిల్లీలకీ తొమ్మిందిపావలా తగలేశావా?" అంటూనే ఫెడేలుమని కొడుకు చెంపమీద కొట్టేడు అనంతరావు.

'పంతులుగారూ!' అని అరిచేడు సంజీవరావు ఆ దెబ్బ తీవ్రతకి వాడిలిపోయి.

అనంతరావు భార్య గబుక్కున కొడుకుని కౌగలించుకుని 'అయ్యో అయ్యో చంపేసేరు గుంట నాగమ్మని. ఈ ఇంట్లో ఎందుకు పుట్టేవురా తండ్రీ? కూటికేలేకపోయినా కడుపులో పెట్టుకు చూసే వాళ్ళ ఇంట్లో పడలేక పోయేవురా నాయనా! అయ్యో! వేళ్ళతట్టుకుపోయేరా నీ లేతబుగ్గమీద, నన్ను కన్న తండ్రీ!...' అని గోలపెడుతూంటే సంజీవరావు గుండె చెరువయింది.

అనంతరావు భార్యతో పెనగులాడుతున్నాడు. 'నువ్వొగులు నాణి! అలా ముద్దుచేసే వాణ్ణిలా మొద్దులాగ తయారుచేసేవు! వొదులు ముందు!'

సంజీవరావుకి జాలిగుండెకి తోడు నూతుర్కబుద్ధికూడావుంది, చటుక్కున 'పంతులుగారూ! మీరు క్షమిస్తానంటే అసలు విషయం నేను చెపాను వినండి!' అన్నాడు.

అనంతరావు తెల్లబోయి చూసేడు.

'నిన్న సాయంకాలం మీరిచ్చిన రూపాయిలో పొరపాటున ఈ మూడు చెల్లని పావలాలుకూడా వున్నాయి తర్వాత నేను మీ యింటికివచ్చి, ఇది మీ అబ్బాయికిచ్చి మార్చమన్నాను. నా బుద్ధిపొరపాటువల్ల నే రహస్యంగా వాడికి పదిరూపాయిలు పట్టుకు రమ్మన్నాను. ఒకటో తారీఖున మీకు తీర్చిద్దామనే తప్ప నాకు వేరే దురుద్దేశం లేదు. అత్యవసరంగా యీపని చేసేను.' అని తలదించుకున్నాడు సంజీవరావు.

అనంతరావు మొగం కందగడ్డలాగయింది. 'ఎంతపనిచేసేరు! గుంటగాడిదకి పెద్దరికం ఇచ్చి దొంగతనంగా అప్పుపుచ్చుకున్నారూ?! ఆ ముచ్చొకా మినహాయించుకుని నాకు ఒకటోతారీఖుకలా అప్పు తీర్చండి. వెళ్ళండి. ప్రయివేటు చెప్పండి. ఇకమీద చెప్పడూ వదిపించకండి. ఇలాటి చీకటి చాటు వ్యవహారాలు!' అని చీవాట్లు పెట్టి విసవిస తనగదిలోనికి 'డామిట్! మనం చెల్లని పావలాలు అంటగట్టినట్టు కని పెట్టేసి మనకే దెబ్బ కొట్టేడు జాలిముచ్చు వెధవ!' అని తిట్టుకున్నాడు.

సంజీవరావు సిగ్గూ అవమానాలతో సంగోరు చచ్చిపోతేడు. కుర్రవాడిని కూర్చొబెట్టుకుని మోతీమహాలులోని కీలుబొమ్మలలాగ వడచుకుని ఏవో రెండు ముక్కలు చెప్పేడు: 'నారింజకాయ భూమిలాగ గుండ్రంగా వుంది, అంచేత నే ఎక్కడి నుంచి బయలుదేరిన వొస్తువు అక్కడికే వస్తాయి...'

'అలా అయితే అసలు బయలుదేరడమెందుకు మేష్టారూ?' అని ప్రశ్నించేడు శిష్యుడు.

'మా అన్నయ్య రాకెట్ పెల్లరవడం మాట ఎలావున్నా నువ్వు మాత్రం చిత్తరంజన్ దాసు కావాలి రా!' అనుకుంటూ హాలులోని గడియారం తొమ్మిదిన్నర చూపించే సరికి లేచి కొంపకి వెళ్ళి, రెండు మెతుకులు ఎంగిలిపడి కచ్చేరీకి తయారౌతున్నాడు.

ఇంతలో ఉమాబాయి అక్కడికి వచ్చి 'అలా వున్నారేం? ఒక్క మెతుకైనా ముట్టుకోలేదు' అన్నది జాలిగా.

పలకలేదు సంజీవరావు. అతని తలదువ్వుతూ 'అదంతా మరిచిపొండి! చాలా మంచి పని చేసేరు మీరు. అదిడొచ్చి పాపం ఫ్రా వాపోయింది. "సమయానికి మీ ఆయన కోపుళ్లా ఆడుకోకపోతే ఆయనా వ్రికోపంలో అపసివాణ్ణి చంపేస్తు రమ్మా. చెడు సావాసాల వల్ల వాడిలాగ తయారైనప్పటికీ కన్న బిడ్డలని చంపుకో గలవా తల్లీ. ఎన్ని నోవులు నోచి ఇలాటి ఉత్తమ బ్రాహ్మణి భార్య కాగలిగేవో!" అంటూ తెగ పొగిడి వెందసుకొంది! మాట్లాడుతున్నంత సేపూ సంతోషం పట్టలేక ముక్కు చీదుతూనేవుంది' అని నవ్వుతూ అతని దగ్గరచేరింది అతని జేబులో పదరూపాయల నోటు పెడుతూ గుండీలు సవరించి 'ఎన్ని నోవులు నోచగా మీకిలాటి ఆడగుండె గల మొగవారు దొరికేరో కదా!' అంటూ అతని గుండెలలో తల దాచుకోబోయింది.

'ఏయ్ ఏయ్! చొక్కా జిడ్డయిపోతుంది మళ్ళీ చాకలాడొచ్చేదాకా ఇదొక్కటే!' అంటూ అతనామె పనసతొన బుగ్గ గట్టిగా గిల్లి నవ్వుకుంటూ వెళ్ళిపోయేడు.

ఉమాబాయి చప్పున పావలా కాసంత మొగం చేసుకుని 'ఏం మగాళ్ళమ్మా వీరి మాట—' అప్పుడే కేరుమని తల్లికి 'రింగ్' చేసిన పాపాయి నెత్తుకుని 'ఏమిరా కన్నా, నువ్వూ మీ నాన్నలాగే తయారౌతావా?' అని ముద్దుల వానకురిపించేసింది. ★




## నారసింహ లేహ్యము

...ంగారుతో చేరినది: మేహము, ...ధాతు, నిస్సత్తువ వగైరా హరించి ...ంము రక్తవృద్ధి కల్గించును 20 ... ఖరీదు రు. 3-4-0 పోస్టేజీ 1-1-0

... ఆయుర్వేద సమాజం ... (P.O.) నెల్లూరుజిల్లా.



## శతమూలికాది లేహ్యము

5 భస్మములు 100 మూలికలు చేరినది సెగ సవాయి మున్నగు సుఖవ్యాధులు, మేహ బాధ, మచ్చలు, పుండ్లు మాన్పి రక్తం శుభ్రపరచి బలము నరముల పటుత్వం, కల్గించును స్త్రీల ఋతుబాధలు అమిత నొప్పి నష్టసంతానము నివారించి సంతానం కల్గించును కేటలాగు, సలహా ఉచితము

శ్రీ భుజంగరాడ్వైద్యశాల

తాళ్ళరేవు - తూర్పుగోదావరి.